




తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| బుధవారం 16 అక్టోబర్ - 2024 || పేజీలు : 4


# కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వార్నింగ్..

హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు. మెదక్ జిల్లా సమీక్ష నిర్వహించిన ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఫైర్ అయ్యారు. పార్టీ లో క్రమశిక్షణ అనేది చాలా కీలకం అన్నారు. క్రమశిక్షణ ఉల్లంగిస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీస్కెళ్లాలని సూచించారు. ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉండేలా కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయి లో మరింత లోతుగా పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికలలో మనం మరింత గట్టిగా పని చేయాలని సూచించారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్ భేషజాలకు పోకుండా




కలిసికట్టుగా పని చేసి మంచి ఫలితాలు తేవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. పార్టీ లో క్రమశిక్షణ అనేది చాలా కీలకం అన్నారు. క్రమశిక్షణ ఉల్లంగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఫిర్యాదు చేసిన సొంత పార్టీ ఎమ్మెల్యేలు

హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : మంత్రి కొండా సురేఖకు సొంత పార్టీ ఎమ్మెల్యేలు షాకిచ్చారు. మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కొండా వర్గీయులు ఇబ్బందులు పెడుతున్నారని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కంప్లైంట్ చేశారు. రేపు(బుధవారం) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. ఈ మధ్య మంత్రి సురేఖను వరుస వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఒక దాని తర్వాత ఒకటి వస్తున్న వివాదాలతో మంత్రి డిఫెన్స్‌లో పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇటీవల సినీ హీరో నాగార్జున కుటుంబం మీద చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఎంతటి దుమారం రేపాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చివరకు మంత్రి క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. తర్వాత పరకాల నియోజకవర్గంలో కొండా సురేఖ భర్త



కొండామురళి, ఎమ్మెల్యే రేవూరి వర్గీయుల మధ్య గొడవ చిలికి చిలికి గాలివానగా మారింది. కొండా వర్గీయులను పోలీసులు అరెస్ట్ చేయడం.. వెంటనే ఆమె ఆటో కట్టుకుని గీసుకొండ పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోలీసులతో ఘర్షణ పడటం కూడా హాట్‌టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే ఆమెపై పార్టీ చర్యలు తీసుకునే అవకాశం ఉందని సైతం వార్తలు వినిపించాయి.

# స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మారుస్తాం



హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మారుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దీర్ఘకాలిక రుణాలుగా మారిస్తే వడ్డీ భారం తగ్గుతుందని అన్నారు.ఖజానాపై భారం తగ్గి వడ్డీ చెల్లింపుల్లో వెసులుబాటు ఉంటుందని అభిప్రాయపడ్డారు. దీంతో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసేందుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. ములుగు, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో చాలా ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి ఈ రుణాలు వినియోగిస్తామని తెలిపారు. దీర్ఘకాలిక రుణాలతో ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మాటిచ్చారు. అంతేకాదు.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామని అన్నారు.ఇదిలా ఉండగా.. మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అయితే.. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల వేళ.. తెలంగాణలోని కాంగ్రెస్ నేతలకు ఏఐసీసీ కీలక బాధ్యతలు అప్పగించింది. ఇటీవల జరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల్లో... తప్పకుండా గెలుస్తామనుకున్న హర్యానా చేజారిపోవటంతో.. ఈసారి మాత్రం అలాంటి పొరపాట్లు జరగకుండా కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే.. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించింది. ఇందులో.. తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు ఈ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

# విద్యార్థులకు డబ్బుల్లేవా ?



హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : ప్రైవేట్ విద్యను కూడా పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందకుండా చేస్తూ వారిని పూర్తిగా విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని ధ్వజమెత్తారు. వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించిన గురుకులాలను ఓ వైపు నిర్వీర్యం చేస్తూనే...మరో వైపు ప్రైవేట్ ఉన్నత స్థాయి విద్య విషయంలో అదే వైఖరిని అనుసరిస్తున్నారని ఆరోపించారు. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం లేకుండా చేసి భద్రత పరంగా విద్యార్థులను భయాందోళనకు గురి చేశారన్నారు. అది చాలదన్నట్లుగా గురుకుల భవనాలకు కనీసం అద్దె కూడా చెల్లించకుండా స్కూల్స్ కు వాటి యజమానులు తాళాలు వేసి దుస్థితి తెచ్చారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితిని చూడలేదన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. చదువు పూర్తి అయిన విద్యార్థులను ఫీజు బకాయిలు చెల్లించాలంటూ సర్టిఫికెట్లను ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నారన్నారు. అటు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు, ఇటు స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మూసీ సుందరీకరణ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం వద్ద పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కొనసాగించేందుకు అయ్యే డబ్బు లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో అంతకుముందు ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 2 వేల కోట్ల ఫీజు బకాయిలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల విషయంలో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపి వారికి బకాయిలు చెల్లించేదన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజ్ లు నిరవధికంగా బంద్ ప్రకటించిన ముఖ్యమంత్రిలో చలనం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేయాల్సిన బాధ్యత యువనేతలపై ఉందన్నారు. పనిచేసేవారికి పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కె.కిశోర్ గౌడ్, శుభప్రద్ పటేల్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు బాలరాజుయాదవ్, గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నాయకుడు తుంగబాలు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ

బుధవారం 16 అక్టోబర్ - 2024

## మునుగోడు మండలంలో బి.జె.పి. సభ్యత్వం నమోదు

## - మాదగోని నరేందర్ గౌడ్



**చండూర్ అక్టోబర్ 15 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ హాజరైన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు చోల్లేటి బ్రహ్మ చారి, ఏర్పుల క్రాంతి కుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్,దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి స్వామి,ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నేలకంటి రమేష్,దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పెరమండ్ల రాము పాల్గొన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామి

## ఆలయానికి విరాళాలు అందజేత..



**మర్రిగూడ, అక్టోబర్ 15:(శాసన సభ ) :** మండల పరిధిలోని యరగండ్ల పల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు సోమవారం పలువురు ఆలయ నిర్మాణం కోసం విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాం దాస్ శ్రీనివాస్, రూ .10వేలు, అదే గ్రామానికి చెందిన పులి మామిడి నర్సిరెడ్డి, ఏడు దొడ్ల కృష్ణారెడ్డి లు రూ. 55 వేలు చొప్పున ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జముల్ల వెంకటేష్ గౌడ్,బి. ఆర్. ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ లు, మాడెం శాంతమ్మ వెంకటయ్య,కె. అశోక్ రెడ్డి,గౌడ కులస్తులు కుక్కుడపు యాదయ్య గౌడ్, రాములు గౌడ్,పోలగోని రమేష్ గౌడ్,చామకూర ముత్తు గౌడ్, ముఖం దర్శన్ గౌడ్, మామిడి యాదయ్య గౌడ్,కేశగోని రవీందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

## తెలంగాణకల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న..



**చండూరు అక్టోబర్ 15 (శాసనసభ న్యూస్) :** అక్టోబర్ 18న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు నల్లగొండజిల్లా నుండి కల్లు గీత కార్మికులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండవెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి అవుతున్న ప్రభుత్వాలు మారిన కల్లు గీత కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కరించ లేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకపోవడం కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.వృత్తి రక్షణ కోసం. గీత కార్మికుల యువత ఉ పాధి అవకాశాలు మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.. గీత కార్మికులందరికీ మోటర్ బైక్ లు ఇవ్వాలని. గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని. ప్రతి గీత కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలనిఆయన అన్నారు.ఎక్స్గ్రేషియా పదిలక్షలకు పెంచాలని 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు జిల్లా నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, కెవిపిఎస్ జిల్లా నాయకులు రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెనగోనికిరణ్, బొమ్మర గోని కిరణ్, ఖమ్మంపాటి యాదయ్య, బొమ్మర గోని కృష్ణయ్య, బిక్షం, చేనగొని పెంటయ్య, బోయపల్లి రోశయ్య, అంజయ్య, శ్రీను, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించింది : వేముల రాజు



**దేవరకొండ అక్టోబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారింది.–చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. –ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అద్దె, ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు.రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటమాడుతోంది.ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్టైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్వీ సహించదు అన్నారు ఈ సమావేశంలో బిఆర్ ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు,మైనంపల్లి ప్రవీణ్,%ూఖ% జమీర్ బాబా,వెంకటేష్,కొండల్,తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ చింతపల్లి అధ్యక్షుడు సందె యేసుకు మాతృవియోగం

## - పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**చింతపల్లి,అక్టోబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశానుసారం చింతపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందే ఏసు మాతృమూర్తి మరణించడంతో మంగళవారం దేవరకొండ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామంజి సైదులు నాయకులు సందే ఏసుని పరామర్శించడం జరిగినది. ఆమె మృతి కుటుంబానికి తీరనిలోటని ఎమ్మార్పీఎస్ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, దేవరకొండ ఇంచార్జ్ పోతం సహదేవుడు, కన్వీనర్ ఎర్రగిరి, కాశయ్య, యేసయ్య, సోషల్ మీడియా నల్గొండ ఇంచార్జ్ సతీష్, నగేష్,మండల అధ్యక్షులు సాయి, వంశీ, సంజీవ, నగేష్, దున్న ముత్యాలు, సైదులు, కత్తుల రమేష్, రాము, ప్రసాద్, ఎర్ర ఆంజనేయులు, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ మధును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు






**మంచాల, అక్టోబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇటీవల నూతనంగా మంచాల మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఏ. మధు విధుల్లో చేరిన విషయం తెలిసిందే. మంచాల మండలం బండలేమారు గ్రామకాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా స్మార్ట్ ఫోన్లో వచ్చే లింకులను కొన్నిటిని క్లిక్ చేయగా అకౌంట్ లో డబ్బులు ఖాళీ అవుతున్నాయని సిఐని కోరగా స్మార్ట్ ఫోన్ వాడుతున్న యువకులకు కొన్ని సూచనలు చేశారు.కొన్ని స్మార్ట్ ఫోన్ లో లింకు పంపించి వారు ఫోన్ చేయడం జరుగుతుందని,ఇలాంటి కేసులు ఎన్నో చూశామని ఆయన చెప్పడం జరిగింది.అలాగే ఎవరు అధైర్య పడకుండా స్మార్ట్ ఫోన్ ఉన్న యువకులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి గ్రామానికి వచ్చి స్మార్ట్ ఫోన్లు వాడుతున్న యువకులకు సందేశం ఇస్తానని సి. ఐ మధు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండలేమూర్ గ్రామ సీనియర్ నాయకులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల ఐలయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

## - కారు దొంగిలించిన సొత్తు రికవరీ
## - నాలుగు రోజుల్లోనే కేసులను చేదించిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేత.



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఆన్లైన్ బెట్టింగులలో డబ్బులు పోగొట్టుకొని జల్సాల కోసం అప్పులు చేస్తూ వాటిని తీర్చడానికి ఉన్నత చదువులు చదువుతున్న విద్యావంతులే చోరీల బాట పడుతున్నారని ఏసీపీ కెవిపి రాజు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని ఏసీపీ కార్యాలయం ఆవరణలో 10వ తేదీన ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలి నోరు మూసి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన దొంగల వివరాలను వెల్లడించారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్దంబర్ పేట్ గ్రామం, మైత్రిలహరి కాలనీలో నివాసముంటూ పూటుకూరి ప్రభాస్, (20) ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని, జల్సాలకు అలవాటు పడి అప్పులు చేసి వాటిని తీర్చేందుకు సులువుగా డబ్బులు సంపాదించాలని భావించాడు.తనకు ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన స్నేహితుడు నల్లగొండ జిల్లాకు చెందిన గుండ్లపల్లి శివ, (19)తో కలిసి ఒంటరిగా ఉండే మహిళలు, వృద్ధుల వద్ద బంగారు ఆభరణాలు చోరీ చేయాలని పథకం వేసుకున్నారు. బ్లూ కలర్ బాలెనో కారు రెంటుకు తీసుకొని ఆకులమైలారం గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న దేవరశెట్టి సుమతమ్మ ఇంటి వద్ద రెక్కి నిర్వహించారు. అర్ధరాత్రి డోర్ కొట్టి ఇంటి తలుపులు తీయగానే నోరు మూసి 6 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించుకుని పారిపోయారు. మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఆదేశంతో సీఐ కృష్ణంరాజు, ఎస్సై తేజం రెడ్డి, యాచారం మంచాల పోలీసులు 2 బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో బెలినో కార్ కోహెడ గ్రామంలో తిరుగుతున్నట్లు గుర్తించారు.చాకచక్యంగా దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 4 బంగారు గాజులు, 2 తులాల పుస్తెలతాడు, ఆభరణాలను కట్ చేయడానికి ఉపయోగించిన కత్తెర, బ్లూ కలర్ బాలెనో కార్, ఐఫోన్, 13 మొబైల్ ను స్వాధీనం చేసుకొని దొంగలను రిమాండ్ కి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇండ్ల వద్ద ఒంటరిగా ఉండే మహిళలు రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు డోర్లు కొడితే తీయవద్దని, యువకులు ఆన్లైన్ బెట్టింగులకు దుర్వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏసీపీ సూచించారు. 4 రోజులలోనే దొంగలను పట్టుకున్న సీఐ కృష్ణంరాజు, ఎస్సై తేజం రెడ్డి, కానిస్టేబుళ్లు సుందరయ్య, ఇంతియాజ్, శేఖర్,శ్రీను, ప్రభులను అభినందిస్తూ రివార్డులను అందజేశారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం తరలింపు

## - ఇద్దరిపై కేసు నమోదు




**యాచారం,సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ అనుమతి లేకుండా వైన్స్ నుండి భారీగా మద్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరక అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న యాచారం పోలీసులు. సీఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం 15 వతేది ఉదయం 10:30 గంటల సమయంలో యాచారం మండలంలో నున్న లక్కీ వైన్స్ నుండి ఇద్దరు వ్యక్తులు కలసి ఎక్కువ మొత్తంలో అక్రమంగా ఎటువంటి గవర్నమెంట్ పర్మిషన్ లేకుండ మద్యం కొనుగోలు చేసి, ఆటోలో నింపుకొని ఎక్కువ ధరకు అమ్మడానికి నందివనపర్తి గ్రామం వైపు తీసుకెళుతున్నారని పక్కాగా సమాచారం రావడంతో, మొగుల్లవంపు గ్రామం వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా, ఒక ఆటోలో నుండి ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించగా ఆవ్యక్తులను ఆటో ను అదుపులోనికి తీసుకుని, వాహనాన్ని తనిఖీ చేయగా మద్యం సీసాలు గల కాటన్ డబ్బాలు కనిపించాయి. అందులో పది కాటన్ బాక్సుల కింగ్ ఫిషర్ బీర్లు, హైవార్డ్స్ మూడు కాటన్ల బీర్లు, నాకౌట్ స్ట్రాంగ్ 2 కాటన్ల బీర్లు లభించాయి. నందివనపర్తి గ్రామానికి చెందిన ముక్కల లింగం తండ్రి సత్తయ్య,35, పంబాల బిక్షం తండ్రి లక్ష్మయ్య 40 ఈ విషయంలో ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ శంకర్ కుమార్ తెలిపారు.

శాసనసభ
బుధవారం 16 అక్టోబర్ - 2024

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత.



**తుర్కయంజాల్, అక్టోబర్ 16:(శాసన సభ ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడకి చెందిన నలుగురు లబ్దిదారులకు రూ. 1.18లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామన్నారు. చెక్కులు తీసుకున్న వారిలో రేనుమల నాగేశ్వరావు, గోరుకంటి యాదగిరి, రెండ్ల రవిదాస్, ఎన్. లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వలిగె బాబు, 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునావత్ రాజు నాయక్, గౌని రాము గౌడ్, పల్లె రాజు, శివ, వార్డు ఆఫీసర్ గంగాధర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

**దేవరకొండ అక్టోబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మూడు సంవత్సరాలనుండి రాష్ట్రంలో ప్రేవేటు జూనియర్, డిగ్రీ పారమెడికల్ కళాశాలలకు రావలసిన ఆర్ టి ఎఫ్ బకాయి నిధులు ప్రభుత్వం నుండి రాకపోవడంతో కళాశాలలు నడపటం చాలా ఇబ్బందులు పడుతున్నారు అని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ గౌడ్ అన్నారు ,ప్రేవేటు జూనియర్, డిగ్రీ, పారమెడికల్ కళాశాలల యాజమాన్యం రాష్ట్ర వ్యాప్తంగా బందు నిర్వహిస్తున్నాయి దేవరకొండ నియోజకవర్గం లో బుధవారం నాడు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ పారమెడికల్, కళాశాలల బంద్ నిర్వహిస్తూ మా సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు

## కేసీఆర్ ఫాంహౌస్ ముందు ధర్నా చెయ్

**- నాడు రేడార్ వ్యవస్థకు ఎందుకు అనుమతిచ్చారో అడుగు**

**- కేటీఆర్‌పై ధ్వజమెత్తిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా దామగుండం అడవుల్లో రాడార్ స్టేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిగ్గుండాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నాడు సీఎంగా ఉన్న కేసీఆర్ సోయిలో ఉండే అనుమతులు ఇచ్చారా? లేదా? తెలుసుకోవాలని సూచించారు. అనుమతులు ఎందుకు ఇచ్చారో నిలదీస్తూ కేసీఆర్ ఫాంహౌస్ ముందు ధర్నా చేయాలని కేటీఆర్‌కు సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం ఆమోదించిన వ్యవస్థను ఆయన కొడుకు ఆధ్వర్యంలో పార్టీ నేతలు వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. 1174 హెక్టార్ల భూమిని రాడార్ స్టేషన్ ఏర్పాటుకు బదిలీ చేస్తూ 2017న డిసెంబరు 19న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 44 జారీ చేసిందని గుర్తుచేశారు. రాడార్ స్టేషన్ ఏర్పాటు అంశం ఇప్పటిది కాదని.. పద్నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఎట్టకేలకు భూమి పూజ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాజ్‌నాథ్ సింగ్ చొరవతోనే ఇది సాధ్యమైందని సంజయ్ ఓ ప్రకటనలో తెలిపారు.

# సర్కారు ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే చదువులు కొనసాగేదెలా.?

**- ఫీజులపై సర్కారు నిర్లక్ష్యం, కళాశాలల కఠినత్వం**

**- అయోమయంలో విద్యార్థిలోకం.**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల అంజనేయులు**

**దేవరకొండ,అక్టోబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**
గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు తక్షణమే విడుదల చేయాలని,విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ పేజీ కళాశాలలు ఈ నెల 14 నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వదిక బందును నిర్వహిస్తుందని, దీనివల్ల విద్యార్థుల తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30శాతం 2022 -23 గాను 20 శాతం,2023 -24 గాను జీరో పర్సెంట్ బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వాదిక బంద్ నిర్వహిస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వి విడుదల చేయకపోవడంతో ఈ నిర్వాదిక బంధు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయని,ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికే గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని,ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్లతోనే ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. 2024, 2025 విద్యా సంవత్సరం గాను ఇప్పటివరకు స్కాలర్షిప్ ఈపాస్ ఆన్లైన్ డేట్ ప్రభుత్వం ఇవ్వలేదు కానీ బీసీ స్కాలర్షిప్స్ 1500 కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పిందన్నారు. స్కాలర్షిప్స్ ఆన్లైన్ డేట్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన 1500 కోట్ల బీసీ స్కాలర్షిప్స్ ఉపకార వేతనాలు ఏమయ్యాని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల్ల సాయి, నాయకులు బొల్లె అరవింద్, అరుణ్, శశి, జగదీశ్ తదితరులు వున్నారు.

## గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించాలి

**- కార్యదర్శులు గురుకులాలను సందర్శించాలి**

**- అద్దె భవనాల కిరాయి బిల్లులను చెల్లించండి**

**- మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచండి**

**- అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శులతో మంగళవారం ఆయన సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. విద్యాలయాల్లో బోధన తీరుపై నిపుణులతో పరిశీలన జరిపించాలని, అనంతరం ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని చెప్పారు. విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని, అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు రోజూ ఒక విద్యాలయాన్ని సందర్శించి, పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఒక పూట అక్కడే ఉండి అన్ని విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు.. ఏ ఏ అంశాలను గమనించారు.. ఎలాంటి చర్యలు చేపట్టారు? అన్న వివరాలతో ఈ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాలన్నారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి భరోసా ఏర్పడుతుందని చెప్పారు. అద్దె భవనాల్లో ఉన్న గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దె భవనాల యజమాలతో మాట్లాడి, భవనాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చూడాలని, కిరాయి బిల్లులను వెంటనే చెల్లించాలని ఆదేశించారు. గురుకులాలను సందర్శించాలంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారమిచ్చామని, వారు సందర్శించే సమయాల్లో కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. పెరుగుతోన్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ దృష్ట్యా అధికారులు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని మెస్ చార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వీటితో పాటు కాస్మెటిక్ చార్జీలు, ట్యూటర్ల చార్జీల పెంపుపైనా నిర్ణయం తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సమీక్షలో అధికారులు కె.రామకృష్ణారావు, సందీపకుమార్ సుల్తానియా, బుర్ర వెంకటేశం, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి పాల్గొన్నారు.